**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.12-07-2012న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/130- నగరపాలక సంస్థ పరిధిలో గల జి.ఎస్. రాజు రోడ్డులో కాలువ గట్టు, పోరంబోకు స్థలము నందు పాస్టర్ పి.అబ్రహాము చర్చిని నిర్వహించేవారు. సదరు స్థలము జి.ఎస్.రాజు రోడ్డు వైడనింగ్ నందు చర్చిని నగరపాలక సంస్థ వారు తొలగించి క్రొత్త రాజరాజేశ్వరిపేటలోని 2961 ప్లాటును నగరపాలక సంస్థ వారు అతనికి కేటాయించినారు. తదుపరి G+3 JNNURM హౌసింగ్ స్కీము క్రింద నగరపాలక సంస్థ వారు అతనికి యిచ్చినటువంటి క్రొత్త రాజరాజేశ్వరిపేటలోని 2961 ప్లాటును స్వాధీనము చేసుకొని, G+3 హౌసింగ్‌ను నిర్మించినారు.

సదరు అర్జీదారు అయినటువంటి పాస్టర్ పి.అబ్రహాము, చర్చి ఆఫ్ క్రైస్ట్ వారి అర్జీ దీర్ఘ కాలముగా పరిశీలనలో ఉన్నందున మరియు చర్చిని కోల్పోవుట వలన, ది.8-2-2012 నాటి అధికారుల సూచన మేరకు, అతనికి క్రొత్త రాజరాజేశ్వరిపేటలో ప్లాటు నెం.1602 - 40 చ.గ.లు మరియు ప్లాటు నెం.1603 - 40 చ.గ.లు కేటాయించుటకుగాను అనుమతి కొరకు ఈ ఫైలును కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (ఆర్.సి.జి2-10261/2003)
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.127, తేది:12-6-2012 నందు వాయిదా వేయడమైనది)

2/131- విజయవాడ నగరపాలక సంస్థలోని 2 శానిటరీ సూపర్‌వైజర్ పోస్టులలో ఒక శానిటరీ సూపర్‌వైజర్ పోస్టులో గల శ్రీ జి.రామమోహనరావు, ది.29-02-2012న పదవీ విరమణ చేయుట వలన ఖాళీ ఏర్పడినది.

శానిటరీ సూపర్‌వైజర్ పోస్టుకు ఫీడర్ కేటగిరీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టు అయివున్నదనియు అందువలన ఆ పోస్టుకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టుల నుండి ప్రమోషన్‌పై భర్తీ చేయవలసివున్నదనియు, ప్రస్తుతము ఉన్న 33 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లలో సీనియారిటీ ప్రకారము ఈ దిగువ తెల్పిన యిరువురు సీనియర్స్ అయినందున వారితో కూడిన పేనల్‌ను తయారు చేయుటమైనది.

| క్రమ సంఖ్య | పేరు | పుట్టిన తేది | ఉద్యోగములో చేరిన తేది | పదవీ విరమణ చేయు తేది |
|---|---|---|---|---|
| 1 | శ్రీ యం. ప్రసాదరావు | 16-08-1954 | 14-12-1990 | 31-08-2012 |
| 2 | శ్రీ పి.జెయసూర్య | 10-12-1958 | 07-02-1991 | 31-12-2016 |

గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.2, తేది:02-01-2004 సాంఘిక సంక్షేమ శాఖ వారి ఉత్తర్వుల ననుసరించి ప్రమోషన్స్ నందు 5 కన్నా ఎక్కువ ఉన్న పోస్టులలో మాత్రమే ST/SC లకు రిజర్వేషన్సు వర్తించును. కనుక శానిటరీ సూపర్‌వైజర్ పోస్టులు 2 మాత్రమే ఉన్నందున, రూల్ ఆఫ్ ది రిజర్వేషన్ వర్తించదు.

కావున, పై ప్యానల్‌ను ఆమోదించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది (ఆర్.సి.ఎఫ్.2-100090/2012).

3/132- ప్రభుత్వం వారు G.O.Ms. No.111, Dt.15.12.09 లేబర్, ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ మరియు ఫ్యాక్టరీస్ శాఖ వారు జారీ చేసిన ఉత్తర్వులలో కేంద్ర ప్రభుత్వం వారు బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ వర్కర్స్ లేబర్ సెస్ రూల్స్ 1998 రూపొందించినట్లు సదరు రూల్స్‌లోని 4(4) ప్రకారం స్థానిక సంస్థల వారు నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయునప్పుడు సదరు నిర్మాణం మొత్తం ఎస్టిమేషన్‌పై ఒక సంవత్సరమునకు సెస్ చెల్లించవలసినదిగా ఉత్తర్వు ఇచ్చియున్నారు.

తదుపరి ప్రభుత్వం వారు G.O.Ms.No.112 లేబర్, ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ మరియు ఫ్యాక్టరీస్ శాఖ ది.15.12.09 గల ఉత్తర్వులలో నిర్మాణాల ఎస్టిమేషన్ ఖర్చు విలువను కమీషనర్ మరియు ఇన్స్పెక్టర్ జనరల్, రిజిస్ట్రేషన్ శాఖ వారిచే జారీ చేయబడిన ప్రొసీడింగ్స్ నెం.MV5/12703/07, ది.30.7.07 మరియు ఆ తదుపరి ఎప్పటికప్పుడు జారీచేసిన ప్రొసీడింగ్స్ ప్రకారం నిర్ణయించవలసినదిగా క్లారిఫికేషన్ ఇచ్చియున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ వారు ప్రొసీడింగ్స్ నెం.MV6/10440/08, ది.30.7.08 ప్రకారం కట్టడాల మార్కెట్ విలువలు రివైజ్ చేయడమైనది.

ప్రభుత్వం వారు జి.ఓ.ఎం.ఎస్. నెం.75, లేబర్, ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ మరియు ఫ్యాక్టరీస్ శాఖ వారు ది.24.8.10 గల ఉత్తర్వులలో లేబర్ సెస్ వసూలుకు విధానం మరియు సెస్ ఎసెస్మెంట్ చేయుటకు ఎస్టిమేషన్‌కు గైడ్‌లైన్స్‌లో ఉత్తర్వులు జారీచేసియున్నారు మరియు ప్రభుత్వం వారు జనరల్ అడ్మినిస్ట్రేషన్ (విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్) శాఖ వారు నోటు నెం.94 (C. No.1948 / V & E / D4 / 2009), ది.30.9.09లో అందరు మున్సిపల్ కమీషనర్లు ప్రయివేటు బిల్డర్ / నిర్మాణ ఏజెన్సీల నుండి 1 శాతం లేబర్ సెస్ వసూలుపై వ్రాత పూర్వక అండర్ టేకింగ్ తీసుకుని భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయవలసినదిగా సూచించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, విజయవాడ నగరపాలక సంస్థ వారిచే బిల్డింగ్ ప్లానులు ఆమోదించుటకు 1 శాతం లేబర్ సెస్ ఏదియూ ఇప్పటివరకు వసూలు చేయుటలేదు. లేబర్ సెస్ చట్టం ప్రకారం 10 లక్షల పైన ఎస్టిమేషన్ విలువ గల స్వంత నివాసం కొరకు నిర్మించు భవనాలు మరియు అన్ని వాణిజ్య నిర్మాణాలు 1 శాతం సెస్‌ను చెల్లించవలసియున్నది. సదరు చట్టంలోని రూల్ 4(4) ప్రకారం లోకల్ అధారిటీ ప్లానులు మంజూరుకు ముందుగా ఒక సంవత్సరం నిర్మాణంకు సెస్ వసూలు చేయవలెను.

పైన తెలిపిన విధంగా 1% లేబర్ సెస్ వసూలు చేయుటపై వివరణ (క్లారిఫికేషన్) కొరకు ప్రభుత్వం (M.A & U.D. Dept.) మరియు లేబర్ డిపార్ట్‌మెంట్ వారికి ది.29.6.2011 మరియు 10.1.2012న లేఖలు వ్రాయబడినవి. అయితే ప్రభుత్వం వారి నుండి ఎటువంటి వివరణ వచ్చియుండలేదు. లేబర్ ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ మరియు ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ వారు తమ జి.ఓ.నెం.251, ది.24.2.12లో లేబర్ సెస్ వసూలులో కేంద్ర ప్రభుత్వం వారిచే జారీచేయబడిన సెంట్రల్ యాక్ట్ మరియు రూల్స్ అనుసరించవలసినదిగా అన్ని శాఖలు, స్థానిక సంస్థల వారిని ఆదేశించియున్నారు.

ది.31.5.12న జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన జరిగిన రివ్యూ మీటింగ్‌లో 1 శాతం లేబర్ సెస్‌ను విజయవాడ నగరపాలక సంస్థ వారిచే వసూలు చేయుటకు అవసరమయిన అనుమతి కొరకు కౌన్సిల్ సమావేశము నందుంచవలసినదిగా సూచించియున్నారు.

కావున ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms. No.111, ది.15.12.09 మరియు G.O.Ms.No.112, ది.15.12.09, G.O.Rt.No.251, ది.24.2.12లో మరియు వాటికి అనుబంధంగా జారీచేసిన ప్రొసీడింగ్స్ ఇతర రూల్స్ ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థలో అమలు చేయుటకు మరియు సదరు ఉత్తర్వులలోని నియమ నిబంధనల ప్రకారం 1 శాతం (1%) లేబర్ సెస్ ఒక సంవత్సర కాలానికి భవన నిర్మాణ అనుమతి మంజూరు

చేసి ప్లానులు విడుదల చేయుటకు ముందుగా వసూలు చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి1-117388/11)

4/133- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.178, ది.04-07-2012లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పోరేషను ఉద్యోగులకు, కరువు భత్యము 35.952% నుండి 41.944% వరకు పెంచుతూ, ది.01-01-2012 నుండి 30-04-2012 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-05-2012 నుండి ది.30-06-2012 వరకు నగదు రూపములో మరియు జులై-2012 నెల నుండి జీతముతోపాటు పెంచిన కరువు భత్యమును చెల్లించుటకుగాను సదరు జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిలు వారి ముందుంచడమైనది (Rc.C1-111204/2010).

5/134- గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.179, ది.05-07-2012 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ 35.952% నుండి 41.944% వరకు పెంచుతూ, అరియర్సు ది.01-01-2012 నుండి ది.30-06-2012 వరకు ఆగస్టు-2012లో చెల్లించబడు జులై-2012వ నెల పింఛనుతోపాటు చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున, గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.179, ది.05-07-2012 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లకు వర్తింపు చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-16603 / 2006).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**పు ర ప రి పా ల నా శా ఖ**

శ్రీ బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ వారి నుండి.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది.16-07-2012

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానము - పంపుట - గురించి.

-:-

డి.12-07-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

**డి.12-07-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానములు**

1/130 - కమీషనరు గారు స్వయముగా పరిశీలించి, దీన్నిపై లీగల్‌గా వచ్చు విషయములను కూడ పరిగణనలోనికి తీసుకొని కార్పొరేషన్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

2/131 - CMOH గారు ప్రపోజ్ చేసిన ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్స్‌పై ఎటువంటి క్రమశిక్షణ చర్యలు లేవని తెలియచేసినందున మరియు 33 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్స్‌లో వీరిరువురు సీనియర్లు అయినందున, ఆఫీసు వారు సూచించిన ప్యానల్‌ను ఆమోదించడమైనది.

3/132 - వాయిదా వేయుచూ, ప్రిన్సిపల్ సెక్రటరీ, MA & UD Dept., వారికి సత్వర వివరణ కోరుతూ స్పెషల్ ఆఫీసరు గారి తరపు నుండి ఒక D.O. లెటరు వ్రాయుటకు తగిన ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

4/133 - రికార్డు చేయడమైనది.

5/134 - రికార్డు చేయడమైనది.

సం./- బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.